క్లుప్తంగా

రక్తదానం ప్రాణదానం



గద్వాల: రక్తదానం చేస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చినవారవుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు అన్నారు. గురువారం షాహిద్ దివాస్ సందర్భంగా యువ గద్వాల ఫౌండేషన్, కళాశాల పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జైవర్ధన్, నవీన్, షరీఫ్, విష్ణు, మహ్మద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

అయిజ: రాజస్థాన్‌లో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అయిజ విద్యార్థి రోహిత్ స్మిత్ ఎంపికైనట్లు తైక్వాండో మాస్టర్ సుధీర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన రోహిత్‌ను అభినందించారు.

విద్యా సామగ్రి వితరణ



గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని బుర్దపేట, మోమిన్ మహల్లా కాలనీల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, కంపాక్స్ బాక్స్‌లు వితరణ చేశారు. గురువారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య తల్లి దివంగత సంగాల లచ్చమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆనంద్, భరత్ కుమార్, బీసన్న, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

27 శివాంజనేయ స్వామి ఆలయం ప్రారంభం



ధరూరు: మండలంలోని ఉప్పేరులో ఈ నెల 27 శివాంజనేయ స్వామి ఆలయం ప్రారంభించనున్నట్లు గురువారం గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా బొడ్రాయి, గరుడస్తంభం ప్రతిష్ఠాపన ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 25 నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణదంపతులు హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

గద్వాల క్రైం: కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గురువారం ప్రగతి భవన్ ముట్టడిలో భాగంగా హైదరాబాద్‌కు తరలివెళ్తున్న నాయకులను గద్వాల పోలీసులు ముందుస్తుగా అరెస్టులు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు శంకర్, వీరుబాబు, రఘు నాయుడు, వెంకటేష్, మాజీద్, జహంగీర్, ఆంజనేయులు, కృష్ణ నాయుడు తదితరులు ఉన్నారు.

అంజన్న సన్నిధిలో రంజిత్ కుమార్



ధరూరు: మండలంలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగ్లల రంజిత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా బుధవారం రాత్రి పెద్ద చింతరేవులలో బస చేశారు. గురువారం ఉదయం భీంపురం గ్రామం మీదుగా గద్వాల మండలంలోని గ్రామాలకు పాదయాత్రగా వెళ్లారు.

నేడు సర్వసభ్య సమావేశం

గట్టు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీపీ విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు గురువారం ఎంపీడీఓ చెన్నయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని కోరారు.



జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న రియల్ ఎస్టేట్ ఏజెంట్లు



మల్దకల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

గద్వాల అర్బన్: మహనీయుడు భగత్‌సింగ్ 92వ వర్ధంతిని గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర వసతి గృహంలో నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి నివాళులర్పించారు. పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ల కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో హరీష్, షఫీ, శేఖర్, వీరేంద్ర, గౌస్, హరినాథ్, పరమేష్, వీవీ నర్సింహ్మా, చిన్న మౌలాలి, నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

మల్దకల్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో భగత్‌సింగ్ 92 వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హరీష్, శిరీష, రాము, వినీత, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో బాలుర వసతిగృహంలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

అలంపూర్/మానవపాడు: అలంపూర్, మానవపాడులో భగత్ సింగ్ 92 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మౌలాలి, అయ్యప్ప, కుర్వ నర్సింహా, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాలిక్‌బాషా, మహబూబ్‌బాషా, అహ్మద్, రాముడు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని లింగనవాయిలో గురువారం భగత్‌సింగ్ 92వ వర్ధంతి బస్టాండ్ దగ్గర డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఎం జిల్లా నాయకుడు ఈదన్న పూలమాల వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఖాజామైనోద్దీన్, రాఘవేంద్ర, మధుమోహన్, వేణు, ఆంజనేయులు, నాగేశన్న, రమేష్, మునిస్వామి తదితరులు ఉన్నారు.



అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మానవపాడులో ..



అలంపూర్ రూరల్ పరిధిలో..

మహాధర్నాకు తరలిరండి



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

అయిజ: ఈనెల 25న హైదరాబాద్‌లోని ఇందిర పార్కు దగ్గర నిర్వహించే మహాధర్నాకు జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాధర్నా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష పేపర్ లీకేజీ వలన లక్షలాది మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. నష్టపోయిన నిరుద్యోగులకు ప్రభుత్వం వెంటనే రూ. లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు భీమసేనరావు తదితరులు పాల్గొన్నారు.

పఠన శక్తి పెంపొందించాలి

గద్వాల న్యూటౌన్: విద్యార్థుల్లో పఠనశక్తి పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా సమన్వయ అధికారి ఏస్తేర్ రాణి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అభ్యసన ఉన్నత పాఠశాలలో రెండో విడత లైబ్రరీ కార్నర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యా సామర్థ్యాలను సాధించాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అన్నారు. రూమ్ టు రీడ్, నేషనల్ బుక్ ట్రస్ట్ 259 పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. వీటిని ఆయా మండల కేంద్రాలకు పంపించామన్నారు. అనంతరం వివిధ రకాల మ్యాప్‌లతో ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు షెక్షావలి, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మ్యాప్‌తో వివరాలు తెలుపుతున్న ఏస్తేర్ రాణి

ఆయిల్‌పాం పంటపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న శివకుమార్

ధరూరు: మండలంలో ఆయిల్‌పాం సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఫీల్డ్ ఆఫీసర్ శివకుమార్ అన్నారు. గురువారం మండలంలోని నెట్టెంపాడులో ఆయిల్‌పాం తోటలు సాగు చేసుకున్న రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్క 12 నుంచి 14 నెలల మధ్యలో మొదలైన మొగ్గలను ప్రత్యేక పరికరాల ద్వారా తొలగించాలన్నారు. ఆ తరువాత మొలకెత్తిన మొగ్గలతోనే బలమైన గెలలు వస్తాయన్నారు. కార్యక్రమంలో రైతులు పార్వతమ్మ, నాగేంద్రమ్మ, రాజ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు పెంచేందుకు..

ఎర్రవల్లిచౌరస్తా: సకల ప్రాణకోటికి నీరే జీవనాధారం. అలాంటి నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భవిష్యత్ తరాలకు నీరు లేక ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తక ముందే వృథా నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకే విధంగా చూడాలి. ఇంకుడు గుంతల నిర్మాణాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం జలశక్తి అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పల్లెల్లో వాటి నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వీటి ఏర్పాటుకు గాను రూ.4,200 ప్రోత్సాహాన్ని లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తుంది.

ఇంకుడు గుంతలతో ప్రయోజనాలెన్నో..

ప్రతి ఇంటికి ఇంకుడుగుంతను ఏర్పాటు చేయడం ద్వారా వృథా నీరంతా భూమిలోకి చేరి ఇంటి ఆవరణతో పాటు పరిసరాలలో భూగర్భజలాలు పెరుగుతాయి. దీంతో గ్రామాల్లోని బోరుబావులు, బావులు, వాగులు, వంకలు నీటితో కళకళలాడుతాయి. భూగర్భజలాలు పెరిగితే ఏడాది పాటు వర్షాలు కురవకపోయినా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉండదు.

ప్రతి ఇంటికి ఇంకుడుగుంత..

ఇటిక్యాల మండలంలోని 29 పంచాయితీల్లో ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండలంలో ఇప్పటి వరకు మొత్తం 4224 నిర్మాణాలు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 1750 మాత్రమే పూర్తయ్యాయి. మరో 603 నిర్మాణాలలో వివిధ దశల్లో పనులు ముందుకు సాగుతుండగా ఇంకా 1871 నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉంది.



గార్లపాడులో ఏర్పాటు చేస్తున్న ఇంకుడుగుంత

త్వరలోనే లక్ష్యాన్ని చేరుకుంటాం

ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని గ్రామాల్లో నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులు కూడా గుంతల నిర్మాణాల్లో ఎలాంటి శ్రద్ధను చూపుతున్నారో నిరంతరం సమీక్షిస్తూ గ్రామాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నాం. ఇంకుడు గుంతలను నిర్మించుకుంటేనే గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. ప్రతి ఒక్కరూ తప్పకుండా నిర్మించుకోవాలి. త్వరలోనే వందశాతం ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి లక్ష్యాన్ని చేరుకుంటాం.

– అనిల్ కుమార్, ఏపీఓ, ఇటిక్యాల

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

మల్దకల్: మండలంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో మొత్తం 54 మంది విద్యార్థులకు 52 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహులు, డిపార్ట్‌మెంటల్ అధికారి రాజేశ్వర్‌లు తెలిపారు. విద్యార్థులు కేంద్రంలో మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం

మల్దకల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇస్తారని డాక్టర్ స్వరూపరాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో అనుభవజ్ఞులైన వైద్యులు ఉంటారని వారి పర్యవేక్షణలో కాన్పులు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



ఉండవెల్లి: మండలంలోని మెన్నిపాడు, తక్కశిల గ్రామాల్లో గురువారం కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. తక్కశిలలో 138 మంది, మెన్నిపాడులో 114 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని పెంచికలపాడులో కంటి వెలుగులో కంటి పరీక్షలు చేసుకున్నవారికి గురువారం కంటి అద్దాలు సరఫరా చేశారు. ఇందులో భాగంగా హెల్త్ సూపర్‌వైజర్ మక్సూద్, ఏఎన్‌ఎం సాలమ్మలు అర్హుల ఇంటి వద్దకు వెళ్లి 65 మందికి కంటి అద్దాలను అందజేశారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

ఉండవెల్లి: జాతీయ రహదారిపై స్కూల్ బస్సును కారు ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలైన సంఘటనలో గురువారం కారు డ్రైవర్ మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాల్‌రాజు తెలిపారు. ఈ నెల 21న స్కూల్ బస్సును ప్రమాదవశాత్తు కారు ఢీ కొన్నది. బస్సు డ్రైవర్ రాజు రెడ్డి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి ఘన నివాళి



ఖగన్నాథరెడ్డి(ఫైల్)

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని షేకుపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఖగన్నాథరెడ్డి గుండెపోటుతో గురువారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా శాసన మండలి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, శాట్స్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం, మాజీ మంత్రులు డీకే. అరుణ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు అబ్రహం, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాష్ట్ర కన్జూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీ చైర్‌పర్సన్ సరితా, మాజీ ఎమ్మెల్యేలు భరతసింహారెడ్డి, సంపత్‌కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ తోపాటు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు షేకుపల్లి గ్రామానికి చేరుకొని ఖగన్నాథరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఖగన్నాథరెడ్డికి కన్నీటి వీడ్కోలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల: ఉగాది పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 7వ వార్డు దౌదరపల్లిలో ఏర్పాటు చేసిన పాలపళ్ల జోడెద్దుల బండలాగుడు పోటీలను గురువారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వృషభ రాజాలు పోటీలో తలపడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటి విజేతగా నిలిచిన మేకల జమ్మన్నకు రూ.20 వేల నగదు బహుమతిని అందజేశారు. రెండో విజేతగా గుంటిపల్లి రాముడు, మూడో విజేతగా కోర్సుకుంట మధుబాబు, నాల్గో విజేత దుబ్బ శేషప్ప, ఐదో విజేతగా జగదీష్ ఎద్దులు నిలిచాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్, గోవిందు, మనోజ్, ధర్మనాయుడు, భగీరథవంశీ, రాము, మధు, గోపాల్ పాల్గొన్నారు.

అయిజ: మండలంలోని యాపదిన్నెలో చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా గురువారం అంతర్రాష్ట్ర స్థాయి వృషభరాజాల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. జోగుళాంబ గద్వాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మురారి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరాలను అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ప్రారంభించారు. బండలాగుడు పోటీలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డిని సత్కరించారు. అదేవిధంగా మండలంలోని మేడికొండలో పెద్దమ్మ అవ్వ జాతర సందర్భంగా నిర్వహించిన బండలాగు పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. మండలంలోని చిన్న తాండ్రపాడులో సత్యమాంబ కల్యాణ మహోత్సవం పురస్కరించుకొని బండలాగు పోటీలు ఏర్పాటు చేశారు. గెలుపొందిన వృషభరాజాల యజమానులకు బహుమతులు అందజేశారు.

కళాకారుల అభ్యున్నతికి కృషి

అలంపూర్: కళాకారుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలో ఆయన కేసీఆర్ కాలనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ రంగస్థల కళాకారుల కోసం ప్రత్యేకంగా కాలనీని ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవిచ్చామని, సంస్కృతి, కళలు, జానపదాలు, రంగస్థల నాటకాలకు తెలంగాణ నెలవన్నారు. నిరాధారణకు గురవుతున్న కళాకారులను వెలుగులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రంగస్థల కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

తిరుమల్ రెడ్డి సేవలు మరిచిపోలేం

అయిజ: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉత్తనూరు తిరుమల్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని గురువారం మండలంలోని ఉత్తనూరులో నిర్వహించారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తిరుమలరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శనను నడిగడ్డ ప్రాంతంలో ప్రవేశపెట్టిన ఘనత తిరుమల్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండల అభివృద్ధికోసం తిరుమలరెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సువర్ణమ్మ, తిరుమల్‌రెడ్డి తనయుడు గౌతంకుమార్‌రెడ్డి, సర్పంచ్ సుదర్శనమ్మ, సంకాపురం రాముడు, రామచంద్రారెడ్డి, ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి, గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్‌గౌడ్, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వడ్డెపల్లి మున్సిపల్ చైర్మన్ కురణ, మల్దకల్ పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వివిధ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



అలంపూర్‌లో తిరుమల్ రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం తదితరులు

అలంపూర్: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉత్తనూరు తిరుమల్ రెడ్డి సేవలు మరిచిపోలేమని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమల్ రెడ్డి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన నాయకుడు అజయ్, అల్లాబకాష్, సామేల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఉత్తమ పంచాయతీ' పురస్కారాలు

అయిజ: జాతీయ గ్రామ పంచాయతీ పురస్కారాల సందర్భంగా ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లకు ప్రశంసపత్రాలను అందజేసి శాలువాలతో సత్కరిస్తున్నట్లు ఎంపీడీఓ సాయిప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

మానవపాడు: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న పంచాయతీలకు జాతీయ గ్రామీణ పురస్కారాల 2023 సంబంధించిన పురస్కారాలు అందజేస్తునట్లు ఎంపీడీఓ రమణారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ భవనంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

ధరూరు: జాతీయ పంచాయతీ పురస్కార ప్రదానోత్సవం శుక్రవారం ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ ఎండీ జబ్బార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని శనగపల్లి గ్రామానికి చెందిన ఫాస్టర్ సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు గురువారం శనగపల్లి గ్రామానికి చేరుకొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, దుర్గాప్రసాద్, తిరుపాల్, శివకుమార్, రవి, మహేష్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

ఎడ్ల బండ్ల గిరక పోటీలు

గట్టు: మండలంలోని మాచర్లలో ఉగాది పండుగ సందర్భంగా గురువారం ఎడ్ల బండ్ల గిరక పోటీలు నిర్వహించారు. ఎంసీటీసీ సభ్యురాలు షమీమ్‌బేగం, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ ఆలీల ఆధ్వర్యంలో ఎండ్ల గిరక పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో ఆరు జతల ఎడ్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కర్ర లక్ష్మయ్యగాళ్ల లక్ష్మన్నకు చెందిన ఎడ్ల బండి 1981 ఫీట్లు లాగి మొదటి బహుమతి స్థానంలో నిలిచారు. దాత మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ ఆలీ రూ.8 వేలు సమకూర్చి అందజేశాడు. బొంబాయి తిమ్మప్పకు చెందిన ఎడ్ల బండి 1857 ఫీట్లు ఎడ్లబండి గిరకను లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. దాత మాజీ సర్పంచు దివంగత జంగిటి రమేష్ కుటుంబ సభ్యులు సమకూర్చిన రూ.5 వేలను అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఆలీ, నీలకంఠం, సురేష్, వార్డు సభ్యులు శశికళహుసేన్, ఇంజన్నగౌడ్, కోఆప్షన్ సభ్యులు నర్సింహులు, రామకృష్ణ, నరేష వడ్ల బ్రహ్మయ్య, జెంగిటి రవి, మౌలాలీ, సాకే రవి, హనుమంతు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల బండ్ల గిరక పోటీలను ప్రారంభిస్తున్న ఆలీ